**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది:01.10.2018.**

## హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం 20వ స్నాతకోత్సవంలో "విశిష్ట పూర్వ విద్యార్థి" పురస్కారం అందుకున్న నగర పోలీస్ కమీషనర్ గారు

01.10.2018వ తేది హైదరాబాద్, గచ్చీబౌలీలోని, గ్లోబల్ పేస్ ఆడిటోరియమ్, బ్రహ్మ కుమారీ శాంతి సరోవర్‌లో కేంద్ర విశ్వవిద్యాలయం 20వ స్నాతకోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెంబర్ ఆఫ్ నీతి–అయోగ్ అండ్ ఫార్మర్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ (డి.ఆర్.డి.ఒ) డా॥ శ్రీ విజయ కుమార్ సరస్వాట్ గారు ముఖ్యఅతిధిగా విచ్చేయగా జరిగింది.

మారుతున్న సామాజిక పరిణామాలను, ప్రజల అవసరాలను అద్యయనం చేసి, బృంద స్పూర్తి, నాయకత్వ లక్షణాలతో, ఉన్నత విలువలు, ఉత్తమ ప్రమాణాలను పాటిస్తూ ప్రజలకు అత్యుత్తమ సేవలు అందిస్తున్నందుకు గుర్తింపుగా విశ్వవిద్యాలయంలో చదుకున్న పూర్వ విద్యార్థులకు ఈ "విశిష్ట పూర్వ విద్యార్థి" పురస్కారాన్ని మొట్టమొదటి సారిగా ఈ సంవత్సరం నుండి అందించడం జరిగింది.

అత్యున్నత పదవులలో ఉంటూ సమాజంలో వివిధ వర్గాల ప్రజల అవసరాలకు అనుగుణంగా విశిష్ట సేవలందింస్తునందుకు గాను హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం వారు విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారికి "విశిష్ట పూర్వ విద్యార్థి" పురస్కారం అందించి సత్కరించడం జరిగింది. ఈ పురస్కారాన్ని పోలీస్ కమీషనర్ గారితో పాటు శ్రీ సి. హెచ్. మోహన రావు, సి.ఎస్.ఐ.ఆర్ ప్రత్యేక శాస్త్రవేత్త, సి.సి.యమ్.బి హైదరాబాద్ వారికి కూడా కేంద్ర విశ్వవిద్యాలయం 20వ స్నాతకోత్సవ కార్యక్రమం సదర్భంగా అందించడం జరిగింది.

ఈ పురస్కారాన్ని కేంద్ర విశ్వవిద్యాలయ కులపతి శ్రీ యల్.నరశింహా రెడ్డి మరియు ఉప కులపతి డా॥ శ్రీ అప్పారావు గారి చేతుల మీదుగా విశిష్టపూర్వ విద్యార్థి పురస్కారం విజయవాడ పోలీస్‌కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు అందుకోవడం జరిగింది.

-- xx --